**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2018.**

# ఎ.టి.యమ్ ద్వార నగదును దొంగిలించిన కేసులలో నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెంలు.209/2018 సెక్షన్ 380, 411 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన తూర్పుగోదావరి జిల్లా, నిడదఓలుకు చెందిన నిచ్చినకోళ్ళ శివరామ కృష్ణ అలియాస్ కెమెరామెన్ శివరామ్(31)పై ది.20.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసుకు సంబంధించి విజయవాడ, వై.ఎస్.ఆర్ కాలని, జక్కంపూడి గ్రామానికి చెందిన చేపూరి శ్రీనివాసరావు(55) ది.15.02.2018న విజయవాడ, పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోని ఎస్.బి.ఐ ఎ.టి.యమ్‌లో నగదును డ్రా చేయడానికి వెళ్ళగా అక్కడే ఉన్న పై నిందితుడు అతని ఎ.టి.ఎమ్ కార్డు ద్వారా నగదును తీసినట్లుగా తీసి అతని పిన్ నెంబరు తెలుసుకుని అతనికి నగదును తీసి ఇచ్చి అతని ఎ.టి.ఎమ్ కార్డును మార్చి అతనికి ఇచ్చి పంపడం జరిగింది. అంతట శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళిన తరువాత తన ఫోన్‌కు తన ఎ.టి.యమ్ నుండి మరో 20,000 వేలు డ్రా చేసినట్లు మెసేజ్ రావడం జరిగింది. పై విదంగా నిందితుడు ఎ.టి.ఎమ్ కార్డును మార్చి నగదును దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై బాధితుడు చేపూరి శ్రీనివాసరావు(55) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీనివాస రావు కేసు నమోదు చేసి దర్యాప్తు నమిత్తం సిసిఎస్ పోలీస్ వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ యమ్.మోహన్ కుమార్ గారు దర్యాప్తులో భాగంగా నిందితుడైన తూర్పుగోదావరి జిల్లా, నిడదఓలుకు చెందిన నిచ్చినకోళ్ళ శివరామ కృష్ణ అలియాస్ కెమెరామెన్ శివరామ్(31)ను ది.08.11.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా, నిడదఓలుకు చెందిన నిచ్చినకోళ్ళ శివరామ కృష్ణ అలియాస్ కెమెరామెన్ శివరామ్(31) కోర్టులో నేరం ఒప్పుకున్నందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.20.12.2018న నిందితునకు నాలుగు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---